ప్రచారాలకు అనుమతి తప్పనిసరి : కలెక్టర్

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల ప్రచారల నేపథ్యంలో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారులు (అర్వో) అనుమతులు తీసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీ లత అన్నారు. మే13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలలో ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు చేపట్టే ప్రచారం, అనుబంధ కార్యక్రమాల కోసం ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారి, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు అనుమ తులు తప్పనిసరిగా ఉండాలనీ చెప్పారు. ఇందుకు సంబంధించి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లా డుతూ సంబంధిత అనుమతుల వివరాలూ ఆయా దర ఖాస్తులో తప్పనిసరిగా పొందుపరచాలని స్పష్టం చేశారు.

అనుమతులు తీసుకొనే అంశాలు ఇవే :

పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అనుమతులు పొందేదుకు అయ ప్రధాన ఎన్నికల అధికారులకి సువిదా యాప్ ద్వారా సైతం దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ద్వారా ప్రచారం,ప్రచార సామగ్రిని రవాణా చేయ దానికి వాహన అనుమతులు, స్టార్ క్యాంపెయనర్లు, పార్టీ ఆఫీస్ బేరర్‌ల కోసం వాహన అనుమతులు, వీడియో వ్యాన్ కోసం జిల్లా ప్రధాన ఎన్నికల అధికారులు ఆమోదం, అనుమతులు ఉండాలన్నారు.అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ జిల్లా స్థాయి ఆఫీస్ బేరర్ కోసం వాహన అనుమతి,హెలికాప్టర్ మరియు హెలి ప్యాడ్ కోసం దరఖాస్తు, ఎయిర్ బెలూన్స్ కోసం అప్లికేషన్ ఎన్నికల అధికారి అనుమతులు ఉండాలన్నారు.రిటర్నింగ్ అధికారి పార్లమెంటు సమావేశం, లౌడ్ స్పీకర్ నిర్వహించేందుకు, తాత్కాలిక పార్టీ కార్యాలయాన్ని తెరవడానికి, వాహన అనుమతి కోసం, ఊరేగింపు, లౌడ్ స్పీకర్ తీసుకోవడానికి, స్ట్రీట్ కార్నర్ మీటింగ్, రోస్ట్రమ్, బారికేడ్ నిర్మాణం కోసం, జిల్లాలో తిరిగేందుకు వాహనాల అనుమతికి ఎయిర్ బెలూన్స్, లౌడ్ స్పీకర్ లేకుండా సమావేశాన్ని నిర్వహించడానికి, ఇంటింటికి ప్రచారం, అభ్యర్థి కోసం పూర్తి అసెంబ్లీ ప్రాంతానికి ఒక వాహనం కోసం, పార్లమెంటు లోపల వాహనల అనుమతి కోసం,కరపత్రాల పంపిణీ,వీడియో ప్రదర్శనకు, ర్యాలీ కోసం దరఖాస్తు కోసం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి అనుమతులు తీసుకోవాలన్నారు. అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ కోసం పూర్తి అసెంబ్లీకి ఒక వాహనం, పార్టీ కార్యకర్త కోసం ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక వాహనం కోసం పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి అనుమతులు తీసుకోవాలని ఆమె తెలిపారు.

గెలిపిస్తే ... మీకోసం పాటుపడతా

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల

విశాలాంధ్ర - మండపేట : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నెల రోజులు నా గెలుపు కోసం కష్టపడి పని చేస్తే తదనంతరం ఎమ్మెల్యేగా గెలుపొంది ఐదేళ్లు మీకోసం పాటుపడతానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు టీడీపీ కార్యకర్తలను ఉద్దేశించి పేర్కొన్నారు. మండపేట కపిలేశ్వరపురం మండలాల్లోని ఏడిద టేకి గ్రామాల్లో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బూత్ ఇన్ చార్జీలు, కుటుంబ సాధికార సారధులు, నాయకులు, కార్యకర్తలకు ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కష్టపడి పనిచేయాలన్నారు. బూత్ ఇన్ చార్జిలు, కుటుంబ సాధికార సారధుల పాత్ర మరీ కీలకమన్నారు. ప్రతీ వార్డు, గ్రామంలో 18 నుండి 25 సంవత్సరాలలోపు వయసుండే యువతీ యువకులను గుర్తించి కూటమి ప్రభుత్వం వస్తే కలిగే ప్రయోజనాలను వివరించి టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. ఎన్నికల్లో ఎంతో జాగ్రత్తగా ఉంటేనే అధిక మెజార్టీతో విజయాన్ని అందుకో గలుగుతామని ధీమా వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకుని రానున్న 40 రోజులు టీడీపీ-జనసేన-బీజేపి కూటమి గెలుపుకోసం కష్టించి పనిచేయాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు ప్రతీ ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొక్కా రామకృష్ణ, మాచవరపు తలుపులు, టీడీపీ నాయకులు పెనుమత్స వెంకట వర్మరాజు, నంబూరి రామరాజు, వరదా వెంకట కృష్ణారావు, కోటిపల్లి చిన్న అప్పారావు, ముదునూరి చిన రంగరాజు, పెనుమత్స బలరామరాజు, ఐనంపూడి నాగరాజు పాల్గొన్నారు.

ఓటు హక్కు అందరి బాధ్యత

విశాలాంధ్ర - ఆలమూరు : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని తహశీల్దార్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఆలమూరులో శుక్రవారం ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ ప్రోగ్రాం(స్వీప్) నిర్వహించారు. ఏప్రిల్ 15వ తేదీలోగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవా లన్నారు. అనంతరం ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న స్మారక పురస్కారాల ప్రదానోత్సవం

విశాలాంధ్ర - అనపర్తి : ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ప్రథమ వార్షికోత్సవం, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు 18వ వర్ధంతి పురస్కరించుకొని స్మారక పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా అరసం అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం అనపర్తిలో ఆయన మాట్లాడుతూ ఏప్రియల్ 4వతేదీన రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. ముఖ్య అతిథిగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పి గంగిరెడ్డి, విశిష్ట అతిథిగా బొల్లినేని నాగార్జునసాగర్ పాల్గొంటారని తెలిపారు.

జీతాల్లేక కాంట్రాక్ట్ కార్మికుల అవస్థలు



విశాలాంధ్ర - సీతానగరం : జీతాలు లేక అప్పులు పుట్టక కాంట్రాక్ట్ కార్మికుల అవస్థలు పాలవుతున్నారు అని కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు పి శేషారావు అన్నారు. పురుషోత్తపట్నం గ్రామంలోని సత్యసాయి రక్షిత మంచినీటి పథకం సుమారు 220 గ్రామాలకు త్రాగు నీటిని అందిస్తుంది. అయితే దీనిలో పనిచేస్తున్న కార్మికు లకు మాత్రం సుమారు 8 నెలలుగా జీతాలు అందడం లేదు. దీనిపై కార్మిక సంఘం అధ్యక్షుడు శేషారావు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిరంతర త్రాగు నీటిని సరఫరా చేస్తున్న కార్మికులకు మాత్రం నిరంతరం కష్టాలే మిగులుతున్నాయని అన్నారు. 8నెలలుగా జీతాలు లేవని ఎక్కడ అప్పుకూడా పుట్టడం లేదని, మా కుటుంబాలు రోడ్డున పడేలా ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. కొంత కాలం క్రిందట సమ్మె చేస్తే ఒక నెల జీతం ఇచ్చి సమ్మెను విరమించలా చేశారు. కానీ ఇప్పటివరకూ రేపు మాపు అంటూ కాలం గడిపి ఇప్పుడు మాత్రం ఎలక్షన్ కోడ్ వచ్చింది ఇప్పుడు ఏమి చేయలేము అని అధికారులు, కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి శాశ్వత ప్రతిపాదనలు తీసుకువచ్చి కార్మికులను, పథకాన్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు

ఉన్నత విద్యనందించడమే లక్ష్యం

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి పరిసర గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నా రులకు కార్పొరేట్ ప్రమాణాలు కలిగిన ఉన్నత విద్య అందించాలనే ఆశయంతో ఢిల్లీ పబ్లిక్ కిడ్స్ స్కూల్ ప్రారంభిస్తున్నట్లు ఎంఎస్‌ఆర్ విద్యా సంస్థల సెక్రటరీ, కర స్పాండెంట్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి పరిసర ప్రాంతాల్లో ఎక్కడలేని విధంగా ఫైవ్ స్టార్ వసతులతో ఆధునిక టెక్నాలజీ విద్యను అందిస్తూ చిన్నారులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఢిల్లీ పబ్లిక్ కిడ్స్ స్కూల్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. పదోతరగతి తర్వాత సిరి కోర్సు లు పై అవగాహన కల్పిస్తూ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ఐఐటి, నీట్ పై ఏప్రిల్ 7న అవ గాహన సదస్సు నిర్వహించనున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు. ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి, సాయి మాధవి డిగ్రీ ప్రిన్సిపాల్స్ ఎన్ నవీన్, టి రామభద్ర రెడ్డి, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చలపతి పాల్గొన్నారు.

విశాఖలో పట్టుపడ్డ గంజాయిపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ చూసినా నేరాలతో మరకద్రవ్యాలతో నిండిపోయిందని తెలుగు దేశం పార్టీ రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బుచ్చయ్య చౌదరి మీడియా సమావేశంలో అన్నారు. విశాఖ పోర్టులో వేల కోట్ల విలువైన గంజాయి పట్టుబడడంతో గంజాయి పట్టుకోవ డానికి వెళ్ళిన సీబీఐ అధికా రులను స్థానిక పోలీసులు అడ్డుకునే తీరని చూస్తే హస్యాస్పదకంగా ఉందని అన్నారు. ఈ గంజాయి డబ్బుతో ఎలక్షన్ నడపాలని జగన్ ప్రభుత్వం చూస్తుందని, ఈ మారకద్రవ్యాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. విశాఖపట్నం మారకద్రవ్యాలకు సావ రంగా మార్చాలని పేర్కొన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 6/2024 and
I.A. No. 17/2024, O.S. No. 6/2024
Between:
Sahni Pritam Singh and Others
...Plaintiffs/ Petitioners
AND
Guthula Padmavathi and Others
...Defendants/ Respondents
Pasupuleti Rambabu, S/o. Srirama Murthy, D.No. 70-4-40, Lalacheruvu, Rajamahendravaram.
...4th Defendant/ 4th Respondent
పై నెంబరు దావా O.S. No. 6/2024 మరియు I.A. 17/2024 Injunction Petition లు 4వ ప్రతివాది/ 4వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం దివి. 18-4-2024వ తేదీనకు పై కోర్టులో వాయిదా అయి వున్నవి. సదరు దావా మరియు పిటీషన్‌లో D4 మరియు R4 లకు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల వారు దివి. **18-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై శ్రీ కోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే దావాలోను, పిటీషన్‌లోను Exparte Orders Pass కాబడును.
CH.PRABHAKAR RAO
Advocate for Plaintiff/ 4th Respondent
Rajamahendravaram

వైసీపీ భారీ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - అనపర్తి : రికార్డ్ స్థాయి మెజార్టీతో అనపర్తి నియోజక వర్గం నుంచి మళ్ళీ గెలిచి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. లో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ బైక్ ర్యాలీ చూస్తేనే వైసీపీ పట్ల ప్రజలకు ఎంత అభిమానం ఉందో తెలుస్తుందని అన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాల అమలు తప్పనిసరి

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలను అన్ని రాజకీయ పార్టీ అభ్యర్థులు,శ్రేణులు తప్పనిసరిగా పాటించాలని రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,అర్డివో ఏ. చైత్ర వర్షిణి అన్నారు. ఎన్నికల నియమావళి పై పీపీటీ ప్రదర్శనలో భాగంగా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్వో చైత్ర వర్షిణి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ప్రచారం నిమిత్తం తీసుకోవలసిన అనుమతులు, నామినేషన్ కోసం సమర్పించవలసిన డాక్యుమెంట్లు విషయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎలక్టో రల్ రోల్స్, పోలింగ్ ఏజంట్ల యొక్క విధులు, బాధ్యతలు , పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, బ్యాలెట్ యూనిట్ల వినియోగం పై సమగ్ర సమాచారం అందించారు. అభ్యర్థులు చేసే ఎన్నికల ఖర్చు వ్యయ విధానములు, అనుబంధ రిజిస్టర్ల నిర్వహణ పై సమగ్ర సమాచారం,వాటి నిర్వహణా తీరు, ఆడిటింగ్ చేయడం ఏ విధంగా ఉండాలి అను అంశములపై, అవగాహన కల్పించారు. ప్రచారం నిమిత్తం సువిధా యాప్ ద్వారా ఆన్లైన్ లో ధరకాస్తు చేసుకుని, సంభందిత పత్రాలు ఆర్వో కార్యాలయంలో అందచేయాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమములో నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి రహమాన్ మస్తానా, పార్టీల ప్రతినిధులు శివ నాగ రాజు, కె. గంగరాజు కె. రాంబాబు, ఇ.కామేశ్వరరావు, ఎం.అప్పా రావు, వి.రాజు, సహాయ ఎక్స్పెండిచర్ అధికార కె.సుబ్బారావు , సీనియర్ అకౌం టెంట్ భీమేశ్వరరావు, ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్ సునీత పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర - అమలాపురం : తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా తనను ప్రకటించడంపై పార్లమెంట్ ఇన్చార్జ్ హరీష్ బాలయోగి ఆనందం వ్యక్తం చేశారు. తన పుట్టిన రోజు నాడే అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ విధంగా ప్రకటించడం పెద్ద కానుకగా భావిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కోనసీమలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు అమలాపురం పార్లమెంటు స్థానం కూడా అఖండ మెజార్టీతో గెలిచి, అధినేతకు కానుకగా ఇస్తామని ప్రకటించారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకుల సమన్వయం, ప్రజల మద్దతుతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో టీడీపీ జెండా తిరిగి ఎగుర వేయడంతో పాటు జిల్లా పునర్వైభవానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థిగా గంటి హరీష్, మాధుర్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం (ఎస్సీ)పార్లమెంటు నియోజక వర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా గంటి హరీష్ మాధుర్‌ని ఎంపిక చేస్తూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. అలాగే అమలాపురం అసెంబ్లీ తెలుగు దేశం, జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా అయితాబత్తుల ఆనందరావుని ఎంపిక చేశారు. పొత్తులో భాగంగా అమలాపురం పార్లమెంటు, అసెంబ్లీ సీట్లను రెండూ టీడీపీకే కేటాయించటంతో జనసేన బీజేపీశ్రేణులు కొంత నిరాశకు గురయిన హరీష్ మాధుర్‌కు పార్లమెంట్ సీట్ రావటంతో ఆయన అబిమానులు కేరింతలు కొడుతున్నారు. టికెట్ రావటానికి కారకుడైన మెట్ల రమణబాబు ఇంటివద్ద ఆనందరావు అభిమానులు సందడి చేశారు. చంద్రబాబుకు హరీష్, అయితాబత్తుల ఆనంద రావులు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.1.28 కోట్లతో నీటి ఎద్దడి నివారణకు చర్యలు : కమిషనర్



విశాలాంధ్ర - కాకినాడ : రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె వెంకటరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంచి నీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై పురపరిపాలన నాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో సమీక్షించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, సీడీఎంఏతో పాటు పలువురు ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై కమిషనర్ ఇక్కడి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.28 కోట్ల వ్యయంతో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణను రూపొందించామన్నారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, అద్దె ప్రాతిపదికన జనరేటర్ల ఏర్పాటు, మోటార్లు మరమ్మతులు సహా సుమారు 20 పనులకు సంబంధించి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడ ప్రజలకు నీటిని సరఫరా చేసే వేసవి జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు ఎంత ఉన్నాయి? సమృద్ధిగా ఉన్నాయా? లేదా? వంటి అంశాలను కమిషనర్ ఆరా తీశారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి వెంకటరావు, ఈఈ మాధవి, డిఈ సుబ్బారావు, ఏఈలు ఎం రమేష్‌బాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - రాజానగరం : గుట్టుచప్పుడు కాకుండా బస్సు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని రాజానగరం పోలీసులు పట్టుకున్నారు.ఎనికల సమీపిస్తున్న తరుణంలో రహదారులు నాలుగు వైపుల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు వద్ద పహారా కాస్తు, వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బందికి సీఐ కాశీవిశ్వనాథ్ అందించిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా ఇద్దరు మహిళలను అనుమానించిన పోలీసులు వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. మండలంలోని తూర్పు గానుగూడెం గ్రామం వద్ద ముమ్మరం చేసిన సోదాల్లో తమ పోలీసులు ఇద్దరి మహిళలు వద్ద గంజాయి గుర్తించారాన్నరు. వారి వద్దనుంచి సుమారు రూ.2లక్షల 10వేలు విలువైన 20కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహాశీల్దార్ పి.జనార్ధన్,పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు కట్టుదిట్ట చర్యలు : కలెక్టర్ శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : లోక్ సభ, శాసనసభ-2024 ఎన్నికలకు సంబంధించి ఈసీఐ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికలు 2024 సంబంధించిన షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతపై అప్రమత్తతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా డితిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి ఏసుబాబు, కాకినాడ పట్టణం తహసీల్దార్ కె చెల్లన్న దోర, రాజకీయ పార్టీల ప్రతినిధులు జీ సాయిబాబా(టీడీపీ), ఆర్ వెంకటేశ్వరరావు(వైసీపీ), కే విజయ రామయ్య(బీజేపీ), ఎస్ అప్పారావు (బీఎస్పీ), వాశంసెట్టి చంద్రరావు (సీపీఎం) కలెక్టరేట్ డీటీ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

23 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావుకు, ముందుగా వచ్చిన సమాచారం మేరకు 23 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గండేపల్లి ఎస్సైరామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శనివారం సాయంత్రం 05 గంటలకు రాజమండ్రి నుంచి జగ్గంపేట వైపు వచ్చే రోడ్లో గండేపల్లి మండలం మురారి గ్రామం అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద జగ్గంపేట మండలంనకు చెందిన కాపవరపు బాలాజీ అతని స్నేహితుడైన నైనపు వెంకట సురేష్ కలిసి విశాఖ ఏజెన్సీ ప్రాంతం దారకొండ నుండి సుమారు 23 కేజీల గంజాయిని తీసుకొని వారి పల్సర్ మోటార్ సైకిల్ పై తీసుకొని వస్తుండగా వారు ఇరువురిని జగ్గంపేట సీఐ లక్ష్మణరావు ఉత్తర్వులు మేరకు గండేపల్లి ఎస్సై రామకృష్ణ అరెస్టు చేసి వారి వద్ద 23 కేజీల గంజాయి, నేరం చేయుటకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ని పట్టుకుని, గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసును నమోదు చేసి, వారిద్దరిని పెద్దాపురం కోర్టులో రిమాండ్‌కు హాజరు పరిచామని ఎస్‌ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వీడిన ఉత్కంఠ

విశాలాంధ్ర - బ్యూరో కాకినాడ : ఎట్టకేలకు కాకినాడలో ప్రధానోపార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో ఓటర్లలో నెలకొని ఉన్న ఉత్కంఠకు తెరపడింది. కాకినాడ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుగా అభ్యర్థులను ప్రకటించి ముందువరుసలో ఉంది. అయితే టిడిపి, జనసేన, బిజెపి కూటమి పొత్తు ఎంపికలు ఆలస్యం కారణంగా అభ్యర్థుల ఎంపిక ఆలస్యమైనది. ఎట్టకేలకు కాకినాడ వైయస్సార్ సిపి పార్లమెంట్ అభ్యర్థిగా గత మూడుసార్లు మూడు పార్టీల్లో ఓటమి చూసిన చలమలశెట్టి సునీల్‌ను నాలుగో సారి పార్లమెంటు బరిలో ముందుగా ఇప్పటికే ప్రసారంలో దూసుకుపోతున్నారు. ఇటీవల మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ పార్లమెంట్ జనసేన జనని అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించడంతో పార్లమెంట్ అభ్యర్థుల ప్రధానోపాటి వీరిద్దరి మధ్య ఉండనుంది కాకినాడ అసెంబ్లీ నుండి ముందు నుంచి చెబుతున్నట్టుగా సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మరోసారి ఎన్నికల్లో అభ్యర్థిగా బర్ల దిగుతూ ప్రజల్లో ప్రసారంతో దూసుకుపోతున్నారు. ఎప్పటి వరకు ప్రత్యర్థ అభ్యర్థి ఎవరనేది తెలియక నాయకులు ఓటర్లు కూడా ఆయమయంలో ఉన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కాకినాడ అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే వనమాటి వెంకటేశ్వరరావు పేర్లు ప్రకటించడంతో కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్కంఠకు తెరపడింది. అయితే తెలుగు దేశం పార్టీ నుండి కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పొన్న మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ టిక్కెట్ కోసం ఆశించి టికెట్ రాకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నట్లు సమా చారం. అలాగే కాకినాడ సీటు బీజేపీకి ఆశించమని బీజేపీకి ఇవ్వక పోవడం పట్ల బీజేపీ వర్గాల్లో కూడా అసంతృప్తి నెలకొంది.మే 13న ఎన్నికలు జరిగి జూన్4న ఫలితాలు వెలడైతే గాని ఎవరు గెలుపొందుతారనేది వేసి చూడవలసిందే.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఎర్రజెండా స్థూపాలను కూల్చడం ఆపాలి సీపీఐ, సీపీఎం నిరసన

విశాలాంధ్ర - రాజమండ్రి : రాజమండ్రి నగరంలో ఎన్నికల నియమావళి పేరుతో అనేక సంవ త్సరాలుగా వివిధ కార్మిక సంఘాలు తమ పోరాట చిహ్నాలుగా ఏర్పాటు చేసుకున్న ఎర్రజెండా స్థూపాలను నగరపాలక సంస్థ కూల్చి వేయడాన్ని నిరసిస్తూ సీపీఐ , సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ , సీపీఎం జిల్లా కార్యదర్శులు తాటిపాక మధు,టి అరుణ్ మాట్లా డుతూ 50 సంవత్సరాల పైబడి రాజమండ్రి నగరంలో వివిధ కార్మిక సంఘాలు ముఖ్యంగా కమ్యూనిస్టు అనుబంధ కార్మిక సంఘాలు ఎర్రజెండా సంఘాలు ఆయా ప్రాంతాల్లో తమ పోరాటాలకి హక్కులకి బాసటగా ఉన్న ఎర్రజెండా స్థూపాలను ఏర్పాటు చేసుకున్నారని ఈ కాలంలో అనేక ఎన్నికలు జరిగినా నియమావళి పేరుతో ఎప్పుడు స్థూపాలు కూల్చివేయడం జరగలేదని వారు పేర్కొన్నారు. అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ ముఖ్యంగా గత ఐదేళ్ల కాలంగా ప్రజా సమస్యల పైన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడిన ఎర్రజెండా స్థూపాలను లక్ష్యంగా చేసుకొని కూల్చి వేస్తున్నట్టుగా అధికారుల వ్యవహారం కనిపిస్తోందని విమర్శించారు. తక్షణం ఈ కూల్చి వేతలను ఆపాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు , సీపీఎం నగర కార్యదర్శి బి పవన్ , సీపీఐ నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ , సీపీఐ నాయకులు సునీల్ , కె శ్రీనువాస్, సేపని రమణమ్మ, దేవుడు, భాస్కర్ , టి నాగేశ్వరావు పాల్గున్నారు

సంధ్యా రొయ్యల పరిశ్రమలో సీబీఐ దాడులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సంధ్య రొయ్యల పరిశ్రమలో గురువారం అర్ధరాత్రి నుంచి సీబీఐ దాడులు నిర్వహిస్తున్నారు. 8మంది సభ్యులు ఉన్న బృందం పరిశ్రమకు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. విశాఖ పోర్టులో ఒక కంటైనర్‌లో డ్రగ్స్ దొరకడంతో సంధ్య ఆక్వా పేరు మీద నమోదు కావడంతో సంధ్య ఆక్వా పరిశ్రమ పేరు మీద ఉన్న అన్ని కంపెనీలపై సీబీఐ దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం పొన్నాడ పంచాయతీ శీలంవారి పాలెంలో ఉన్న సంధ్య ఆక్వా పరిశ్రమలో కూడా సీబీఐ అధికారులు 24 గంటలు దాడులు నిర్వహించారు. రొయ్యల పరిశ్రమలోకి ఇతరులను అనుమతించకుండా సీబీఐ బృందం గురువారం అర్ధరాత్రి నుండి తనిఖీలు కొనసాగిస్తూ ఉన్నారు. బ్రెజిల్‌కి చెందిన షిప్‌లో సముద్రం గుండా వైజాగ్ చేరుకుని ఒక కం టైనర్ నిండా డ్రగ్స్ ఉన్నాయని తెలిసిన అధికారులు ఆపరిశ్రమలపై దాడులు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. విశాఖలో సీబీఐ మాదకద్రవ్యాల కంటైనర్ పట్టుకోవడం, అక్కడ నుంచి యు కొత్తపల్లి మండలం పొన్నాడ సంధ్య ఆక్వా పరిశ్రమలో సీబీఐ దాడులు చేయడంతో ఒక్కసారిగా ప్రజలంతా ఉలిక్కిపడ్డారు.

నిలిచిన సర్టిఫికెట్ల జారీ.. ప్రజలకు ఇక్కట్లు

విశాలాంధ్ర - మండపేట : వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్నట్టు ఎన్నికల కోడ్ నిబంధనలు ఆయా ధ్రువపత్రాలు అవసరం కోసం వెళ్లే లబ్ధిదారులకు ఇబ్బందికరంగా మారాయి. మే 13న జరిగే ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని ఇప్పటికే ప్రతీ గ్రామానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మీ సేవ కేంద్రాలకు కూడా ఇవే నిబంధనలు షురూ అంటూ ఆదేశాలు జారీ చేయడంతో ఆయా సర్టిఫికెట్ల జారీని నిలిపి వేశారు. దీంతో ఆదాయం, కుల ధృవీకరణ, కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరని మీసేవ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నట్టు బాధితులు పేర్కొన్నారు. సర్టిఫికెట్ల కోసం సచివాలయంలలో దరఖాస్తు చేసుకున్నాక ఆన్‌లైన్ నమోదు అనం తరం సంబంధిత పత్రం మీ సేవ ద్వారా పొందమని సచివాలయం సిబ్బంది సూచిస్తున్నారు. తీరా అక్కడికి వెళ్ళాక ఈ నెల రోజులు ఇవ్వడం కుదరదని మీ సేవ నిర్వాహ కులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్‌లపై సీఎం జగన్ ఫొటో ముద్రణ ఉంటుందని ఇలా సీఎం ఫొటోతో సర్టిఫికెట్ ఇస్తే కోడ్ ఉల్లంఘన అవుతుందని భయపడి ఇవ్వట్లేదని చెబుతున్నట్టు బాధితులు పేర్కొన్నారు. దీంతో సర్టిఫికెట్లు తప్పనిసరి అయిన వారంతా ఇబ్బంది పడాల్సి వస్తోంది. దీనిపై తహసీల్దారు, ఎన్నికల అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపేయాలి

విశాలాంధ్ర - కొత్తపేట : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా కొత్తపేట నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో వైసీపీ నాయకుల అధ్వర్యంలో అక్రమ ఇసుక త్రవ్వకాలు నిలుపుదల చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కొత్తపేట టీడీపీ, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు పిర్యాదు చేశారు. కొత్తపేట మండలం మందపల్లి, రావుల పాలెం మండలం ఊబలంక, గోపాలపురం, ఆలమూరు మండలం జొన్నాడ ఇసుక రీచ్లు నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా అధికారులు పర్యవేక్షణా లోపం కారణంగా అక్రమంగా మట్టి, బొండు మట్టి విచ్చలవిడిగా తవ్వకాలు, రవాణా జరుగుతుందని అన్నారు. బొబ్బర్లంక బ్యారేజి దగ్గరగా 500 మీటర్లు లోపులో అక్రమంగా ఇసుక, బొండు తవ్వకాలు జరుపుతున్నారని తెలిపారు. దీని వలన ధవళేశ్వరం బ్యారేజీ మనుగడుకు ప్రమాదం వాటిల్లవచ్చని ఈ అంశాన్ని పరిగణనలోకితీసుకోవాలని కోరారు. ఈ ఇసుకరీచ్లో అనుమతులు లేని తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాము. ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడుతున్న సిండికేట్లు, వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ధర్నాల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, మాసాబత్తుల ఆనందరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబీ, జంపన ఫణీంద్రవర్మ, బొక్కా కుమార్, దండు విజయ్, చిట్టిరెడ్డి బూసి విష్ణు, చింతా భాస్కరరెడ్డి, కోట వెంకటేశ్వరరావు, చింతా శ్రీరామ రెడ్డి, చిట్టూరి శ్రీను, పప్పుల బుజ్జి, దాసరి గణేష్, చల్లపూడి నాగేశ్వరరావు, వీరి గోపి, సత్తి శ్రీనివాసరెడ్డి, నానవరపు నాగరాజు, బండారు వీరబాబు, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా సాయిబాబా

విశాలాంధ్ర - కొవ్వూరు : కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా పీసీసీ సభ్యులు గెడ్డం సాయిబాబా ఎంపిక య్యారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి శుక్రవారం కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబాకు పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

ఓటు వేయలేని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

విశాలాంధ్ర - కాకినాడ : వివిధ అత్యవసర సేవలలో పనిచేస్తూ పోలింగ్ రోజున తాము నమో దైన పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయలేని ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియో గించుకునే సదుపాయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. 33 అత్యవసర సేవా విభాగాల ఉద్యోగులు ఈ సదుపా యాన్ని వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ విభాగాల వివరాలు : 1. మెట్రో 2.రైల్వే (ప్రయాణి కులు, సరుకు) రవాణా సేవలు 3. ఎన్నికల కమిషన్ జారీ చేసిన అథారిటీ లేఖలతో పోలింగ్ రోజు వార్తల కవరేజి చేయు మీడియా ప్రతి నిధులు 4. విద్యుత్ శాఖ 5. బిఎస్ఎన్ఎల్ 6. పోస్టల్, టెలిగ్రామ్స్ 7.దూరదర్శన్ 8. ఆలిండియా రేడియో 9. రాష్ట్ర మిల్క్ యూనియన్లు, పాలసహకార సంఘాలు 10.ఆరోగ్య శాఖ 11. ఫుడ్ కార్పొరేషన్ 12.విమానయానం 13.రోడ్డు రవాణా సంస్థ 14. అగ్నిమా పక సేవలు 15.ట్రాఫిక్ పోలీస్ 16.అంబులెన్స్ సేవలు 17.షిప్పింగ్ 18.ఫైర్ ఫోర్స్ 19.కారాగారాలు 20.ఎక్సైజు 21.వాటర్ అథారిటీ 22. ట్రజరీ సేవలు 23. సమాచార, పౌర సంబంధాల శాఖ 24. అటవీ శాఖ 25. పోలీసు 26. పౌర రక్షణ, హోం గార్డులు 27.ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు 28.ఎనర్జీ 29.ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 30. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో 31.డిపార్టుమెంట్ ఆఫ్ పిడ బ్ల్యూడి 32.నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్లు 33.వి పత్తు నిర్వహణ. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కు జిల్లాలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందుకు అవసరమైన ఫారమ్-12డిలను అందుబాటులో ఉంచుతున్నామని ఆమె తెలిపారు.

వడ్లవానిపాలెంలో గుడాల గోపి పర్యటన

విశాలాంధ్ర - పాలకొల్లు: తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని పాలకొల్లు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి ప్రజలను కోరారు. పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో శుక్రవారం వైకాపా ఆధ్వర్యంలో 5వ రోజు ప్రచారం నిర్వహించారు. గుడాల గోపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

బీసీలకు సామాజిక రాజకీయ గౌరవం ఇచ్చింది టీడీపీ

విశాలాంధ్ర-చింతలపూడి: 75ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా గౌరవాన్ని, గుర్తింపును ఇచ్చింది తెదేపాయేనని టిడిపి రాష్ట్ర బిసి సెల్ నాయకులు కొమ్మరాజు సత్యనారాయణ గుర్తు చేశారు. చింతల పూడి మండలం శివపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో బలహీన వర్గాల నివాస ప్రాంతంలో ప్రత్యేక సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ కీ.శే, అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించిన తర్వాతే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని బలహీన వర్గాల వారికి సామాజిక రాజకీయ గౌరవం గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. పరిపాలన దక్షుడైన చంద్రబాబు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి సంపాదన సృష్టిస్తే జగన్ మోహన్ రెడ్డి అన్ని రంగాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో చెరువు గట్టు రామ్మోహనరావు బిసి సెల్ జిల్లా కార్యదర్శి చింతా విష్ణు, మేకల శీను, అచ్చిన నాగేసు, సగరసంఘం మండల అధ్యక్షులు గండికోట నాగేశ్వరరావు, కలపాల వేంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బిషప్ జయరావ్ పొలిమేర ఆశీస్సులు అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి

విశాలాంధ్ర-ఏలూరు: దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి శుక్రవారం ఏలూరు ఆర్ సి ఎం పీఠాధిపతి, విశాఖ ఆర్ సి ఎం అగ్ర పీఠాదిపతిగా దైవికంగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న బిషప్ పొలి మేర జయరావు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లా డుతూ దెందులూరు ఎం ఎల్ ఏ గా నియోజక వర్గ ప్రజలకు మీరు చేసిన సేవలు ఎనలేనివన్నారు. బడుగు, బలహీన,ధనిక అనే బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు మీరందించిన సంక్షేమ పథకాలు రేపటి మీ విజయానికి దేవుడు ఏర్పాటు చేసిన పునాదులన్నారు. మీ రాజకీయ భవిష్యత్ కు మంచి జరగాలని మరోసారి మీరు దెందులూరు నియోజక వర్గ ఎం ఎల్ ఏ గా తిరుగులేని మెజారిటీతో విజేతగా గెలుపొందుతారని బిషప్ పొలిమేర జయరావు దీవించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఏలూరు ఆర్ సి ఎం పీఠాధిపతిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద పిల్లలకు విద్య,వసతి సౌకర్యాలతో బాటు మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న బిషప్ జయరావు నాకు దైవ సమానులన్నారు. విశాఖ అగ్ర పీఠాధిపతిగా ఇటీవల అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బిషప్ జయరావుని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

గణితం పేపర్ 1 పరీక్షకు 12 మంది గైర్హాజరు

విశాలాంధ్ర-పాలకోడేరు: శుక్రవారం జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో గణితం పేపర్ 1 పరీక్షకు పాలకోడేరు మండల వ్యాప్తంగా 612 మంది విద్యార్థులు హాజరు అవ్వాల్సి ఉండగా 600 మంది విద్యార్థులు మాత్రమే హాజరై 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి 1 పెనుమత్స వెంకట శివ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల వారీగా పాలకోడేరు హై స్కూల్ నుండి 145 మంది విద్యార్థులు హాజరవలసి ఉండగా 141 మంది విద్యార్థులు హాజరై నలుగురు గైర్హాజరైయ్యారు. శృంగ వృక్షం హై స్కూల్ నుండి 158 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 157 మంది విద్యార్థులు హాజరై ఒకరు గైర్హాజరయ్యారని, విస్సా కోడేరు హైస్కూల్ నుండి 63 మంది విద్యార్థులు హాజరవలసి ఉండగా 62 మంది విద్యార్థులు హాజరై ఒకరు గైర్హాజరయ్యారని, మొగల్లు హై స్కూల్ నుండి 128 మంది విద్యార్థులు హాజరవలసి ఉండగా 122 మంది విద్యార్థులు మాత్రమే హాజరై ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని మండలం మొత్తం మీద గణితం పేపర్ 1 కి 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ తెలియజేశారు.

పేదరికం లేని సమాజం ధ్యేయం

విశాలాంధ్ర- కాళ్ల : పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని ఉండి మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజు(కలవపూడి శివ)అన్నారు. శుక్రవారం తన ప్రచార కార్యక్రమాన్ని మామిడికూరు గ్రామం నుండి ప్రారంభించారు. ఆ గ్రామ ప్రజలు ఆయనకు పూలతో ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రతి ఇంటికి తిరిగి ప్రజల అందరితో మమేకమై, మాటమంతి కలుపుకొని, ఆప్యాయంగా పలకరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలతో 20 సంవత్సరాల విడదియారాని సంబంధం ఉన్నదని, ఇక్కడి ప్రజల కష్ట నష్టాలు తనకు తెలిసునని శివ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - నరసాపురం : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, బొమ్మిడి నాయకర్ నాయకత్వం నచ్చి నరసాపురం నియోజకవర్గం పేరుపాలెం సౌత్ గ్రామ పంచాయతీ అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్సి సామాజికవర్గ సోదరులు పాలపర్తి వెంకటేశ్వరరావు, కత్తిమండ నాగేశ్వరరావు, నల్లి రమేష్, నల్లి రాజు, నల్లి వెంకటరావు, పిడకల చిన్న, నల్లి శ్రీను, నలగంగుల కాశీరావు, నలగంగుల శ్రీను, పాలపర్తి రవి, పాలపర్తి శ్రీను, నల్లి పాల్, నల్లి పాని, పాలపర్తి రాజేష్, నలగంగుల పెద్దిరాజు, కొల్లాబత్తుల చిట్టిబాబు, నలగంగుల ఏడుకొండలు, పిడకల నాగపండు, పిడకల ఏసు, పిడకల జాన్, నల్లి విక్కి, నల్లి నాగపండు, కొల్లాబత్తుల అన్వేష్, కత్తిమండ రాణి, కత్తిమండ అన్వేషమ్మ, కొల్లాబత్తుల మరియమ్మ, పిడకాల సరోజినీ, పిడకాల బేబీ, పాలపర్తి పార్వతి, నల్లి కొండ, నలగంగుల లక్ష్మీకాంతం, నలగంగుల పుష్ప, నలగంగుల సుధ, బూసి మేరీ, పిడకాల కమలమ్మ, వారి అనుచరులు దాదాపుగా 250 మంది వర్దనపు ప్రసాద్ ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి విజయానికి కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, బందెల రవీంద్ర, వనమాలి శ్రీను, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కుసుమ కిరణ్, గూడపాటి శ్రీకాంత్, నల్లి నాగరాజు, కప్పల నిఖిల్, నల్లి బుల్లిరాజు, వర్ధనపు పండు, పాకెర్ల కిరణ్, బళ్ల బాబులు, ఓసూరి రాంబాబు, బళ్ల సూరిబాబు, తోట వెంకటేష్, గుణ్ణం నరేష్, పాలపర్తి కోటేశ్వరరావు, యర్రంశెట్టి మధు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ డి. దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మండలంలోని బండి వారి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం బాటిల్స్ కలిగి ఉండి వాటిని ఎక్కువ రేటుకి అమ్ముతుండగా శుక్రవారం తన సిబ్బందితో దాడి పట్టుకుని అతని వద్ద నుండి ఆరు విస్కీ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: పెండింగ్లో ఉన్న ఫార్మ్ -7 - 8 లను ఈ నెల 26 కల్లా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. చట్ట బద్ధమైన విధానాన్ని అనుసరిస్తూ నిర్ణీత సమయం లోనే వీటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరిచే అంశానికి సంబంధించి అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి హాజరయ్యారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు కల్పన, అనుమతుల జారిని వేగవంతం చేయడం, సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదును సకాలంలో పరిష్కరించడం, ఎలక్ట్రానిక్ సీజన్ మేనేజ్మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించారు.సమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర-నరసాపురం: ప్రపంచ జలదినోత్సవం పురస్కరించుకుని నర్సాపురం యుకె వనితా క్లబ్ వారు నీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీ నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, వనితాక్లబ్ రీజనల్ చైర్ పర్సన్, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ప్రపంచంలో నీరు 70 శాతం అని దానిలో మంచినీరు 3 శాతం అని, అందువలన భవిష్యత్ తరాల కోసం నీటిని పొదుపు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నీరే మానవునికి జీవనాధారం అని, నీరు లేకపోతే మనిషి మనుగడే లేదని తెలిపారు. అధ్యక్షురాలు పుప్పాల ఉమా మహేశ్వరి మాట్లాడుతూ పంచ భూతాలు ఒకటైన నీటిని సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు 40 రోజుల పాటు రూ.3వేల విలువగల సాయంకాలం స్నాక్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి స్వర్ణలత, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషా కమల, సుంకర రాజకుమారి, గంటా వెంకట రమణ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి



విశాలాంధ్ర-లింగపాలెం : నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి సీఎం జగన్ చేసిన కృషి ఆదర్శనీయమని కార్మిక సంక్షేమ శాఖ వైస్ చైర్మన్ దయ్యాల నవీన్ బాబు, చింతలపూడి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, నాయకులు కొఠారి మోహన్, ఇనుగంటి సతీష్, నూతలపాటి శ్రీను తదితరులు పేర్కొన్నారు. లింగపాలెం మండలంలో ఎన్నికల పర్యటనలో భాగంగా నాడు నేడు పథకంపై వివరించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి జగన్ ప్రభుత్వం చేసిన కృషి ఆదర్శనీయమని అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం చేసిన అభివృద్ధి వల్ల పేదలు ఫలితాన్ని పొందుతున్నారని వివరించారు. వీరు వేములపల్లి,లింగపాలెం, శింగగూడం తదితర గ్రామాల్లో పర్యటించి వైసీపీ చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఆ పార్టీని తిరిగి గెలిపించాలని కోరారు.

కూటమి అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర - గణపవరం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం - జనసేన - బిజెపి కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా గణపవరం మండలం పిప్పర గ్రామంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన గణపవరం మండల తెలుగుదేశంపార్టీ సమావేశంలో కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజుతో కలిసి పాల్గొని కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన

విశాలాంధ్ర- నరసాపురం: రాష్ట్రంలో పేదకుటుంబాలకు సంక్షేమ పాలన అందించాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నరసాపురం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోకా చిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో ఇందిరమ్మఅభయం పథకంలో మొబైల్ యాప్ ద్వారా కోఆర్డినేటర్లను మహిళా లబ్ధిదారులను చేర్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల, జిల్లా అధ్యక్షులు బాబ్జి పిలుపుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రాహుల్ గాంధీని ప్రధాని మంత్రి చేస్తే మొట్టమొదటి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా పై చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గొరిల్లా మన్నెమ్మ, గొర్ల లక్ష్మీ, పి.ధనుంజయ, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు అభివృద్ధికి కృషి చేశా

విశాలాంధ్ర - కైకలూరు : పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడి వారికి సేవలు చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. వెలమపేటలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం ద్వారా ప్రజలతో మాట్లాడారు. ప్రతి గ్రామం సుస్థిర అభివృద్ధి చెందేలా అన్ని గ్రామాలకు మౌలిక వసతులు అందించానని తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఏ గడప గడపకు వెళ్లినా ప్రతి ఒక్కరు అన్ని విధాలా తమకు సంక్షేమం,అభివృద్ధి అందించిన మీకే మా మద్దతని తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్,జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ రఫీ, పిఏసిఎస్ అధ్యక్షులు పంజా రామారావు,శ్రీ కనక లింగేశ్వర దేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు, బందా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల సాధికారతకు పెద్దపీట

విశాలాంధ్ర -భీమవరం: ముస్లిం సోదరుల సాధికారతకు పెద్దపీట వేస్తామని నియోజక వర్గంలో వారి అభ్యున్నతికి చేయూతనిస్తామని మాజీ ఎమ్మెల్యే, జనసేన అసెంబ్లీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ సభ్యులు పులపర్తిని శుక్రవారం కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన హయంలో పది సంవత్సరాలు ముస్లిం సోదరులకు చేసిన సేవలను గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఖలీల్, రబ్బాని, ఫిరోజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వర రావు, మద్దుల రాము, గంట త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని 11వ వార్డు, నౌదూరు, వీరవాసరం నుండి పెద్ద సంఖ్యలో అభిమానులు విచ్చేసి పులపర్తికి మద్దతు ప్రకటించారు.

శ్రీకామాక్షి ఆలయంలో: ఓవర్ బ్రిడ్జి వద్దనున్న శ్రీకామాక్షి ఏకాంబరేశ్వరి అమ్మవారిని పులపర్తి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో పులపర్తిని సత్కరించారు. కార్యక్రమంలో మచ్చకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేస్తాం

విశాలాంధ్ర -ఏలూరు : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కందుల రమేష్ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కన్నా దళిత జాతి ప్రయోజనాలు ముఖ్యమని రమేష్ తెలియజేశారు. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా సమావేశం ఏలూరు లంకపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుల రమేష్ మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్విరామంగా పోరాటం చేస్తున్నామన్నారు. వర్గీకరణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా కూడా సహకరించలేదన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన 26 రకాల రుణాలను సైతం జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి దళితులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రపంచవ్యాప్తంగా గౌరవిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టి అవమానించారన్నారు. ఎస్ సి వర్గీకరణపై నోరు విప్పని జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మాదిగలు అందరం కలిసి ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తనగాల శేఖర్, చౌటపల్లి విజయ, విస్సన్నపల్లి సిద్దు, నమ్మిన లక్ష్మి, కొత్తపల్లి మురళి, తాళ్లూరి నాగేంద్రబాబు, కొలికిపాము రామకృష్ణ, మద్దాల తిరుపతిరావు, ముల్లపూడి సుమన్, కొలికిపాము హైమ తదితరులు పాల్గొన్నారు.

వలంటీరు తొలగింపు

విశాలాంధ్ర - ఉంగుటూరు: నారాయణపురం క్లస్టర్ లో పైడి అరుణ్ కుమార్ అనే వాలంటీరును విధుల నుండి తొలగించినట్లు ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె. ఖాజావలి తెలిపారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో వాలంటీర్లు ఓటర్లు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటారో రహస్యంగా వివరాలు సేకరిస్తున్నారని ప్రచురితమైన వార్తపై ఉంగుటూరు ఎంపిడిఓ విచారణ చేసారని, అంటువంటి సంఘటనలు ఏమీ జరగలేదని ఎంపిడిఓ విచారణలో తేలిందని ఎస్ .ఎస్.కె. ఖాజావలి తెలిపారు. నారాయణపురం క్లస్టర్ లో పైడి అరుణ్ కుమార్ అనే వాలంటీర్ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్నారని తెలియడంతో వారిని విధుల నుండి తొలగిస్తూ ఉంగుటూరు ఎంపిడిఓ ఉత్తర్వులు జారీ చేశారని ఖాజావలి తెలియజేసారు.

చెట్లకు పార్టీల రంగులు తొలగించాం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు నియోజకవర్గంలోని కైకరం వద్ద వైసీపీ రంగులు గల చెట్లను గుర్తించి, వాటికి సదరు రంగులను తొలగించి, తెల్ల రంగు వేశామని ఏలూరు ఆర్డీఓ, ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ .ఎస్.కె. ఖాజావలి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వైసీపీ వారు బస్సు యాత్ర జరిపిన సందర్భంలో చెట్లకు సదరు రంగులు వేశారని, సంబంధిత గ్రామ పంచాయతీ వారు రంగులు వేసిన చెట్లను గుర్తించి వాటికి వెంటనే యుద్ధప్రాతిపదికన తెల్ల రంగు పెయింట్ వేశారని ఖాజావలి తెలియజేసారు.

అభయాంజనేయస్వామి హుండీ ఆదాయం రూ.12,58,970

విశాలాంధ్ర-ఏలూరు: పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయ స్వామి వారి దేవ స్థానంలో శుక్రవారం స్వామివారి హుండీలు తెరిచి లెక్కించగా రూ. 12 లక్షల 58వేల 970లు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. 71 రోజులకు ఈ ఆదాయం వచ్చిందని ప్రకటించారు.హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ అధికారిగా ఏలూరు ఆర్ ఆర్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సన్యాసిరావు హాజరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో కూచిపూడి శ్రీనివాస్, సిబ్బంది, అర్చకులు సేవా బృందం పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ఏలూరు: విద్యార్థులు మానవ హక్కులు, నైతిక విలువలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐబి అదనపు ఎస్పి ఎన్. సూర్యచంద్రరావు తెలిపారు. శుక్రవారం సర్ సి.ఆర్. రెడ్డి కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేటి ప్రపంచంలో "మానవ హక్కులు - నైతిక విలువలు" అనే అంశంపై వాల్యూయాడెడ్ కోర్సు బి.ఎ. విద్యార్థులకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిగా పాల్గొన్న సూర్య చంద్రరావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల వలన విద్యార్థులు ప్రగతి పథంలో పయనిస్తారని ఆకాంక్షించారు. సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.ఎ. రామరాజు మాట్లాడుతూ మానవ హక్కులు నైతిక విలువలు మానవుని మనుగడకు ఎంతో ప్రాధాన్యతను తెలియజేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.ఎస్. విష్ణుమోహన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. రాజనీతిశాస్త్ర విభాగాధిపతి ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ హక్కులు, నైతిక విలువలు మనిషి జీవితంలో మంచి మార్పులు తీసుకువస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యమ్.శ్రీనివాసరావు, ఆర్. కేశవ, కె. చంద్రశేఖర్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాలను అభివృద్ధి చేసుకోవాలి

విశాలాంధ్ర -ఏలూరు: భూగర్భ జలాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సర్ సిఆర్ఆర్ కళాశాల భవనంలో విద్యార్థులకు ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి జీవి నీటి కొరతను ఎదుర్కొంటుం దని అన్నారు. ఈ సమస్య రోజు రోజుకి తీవ్రమవుతుందని, ప్రతి వ్యక్తి నీటిని పొదుపుగా ఉపయోగించడమే కాకుండా నీటిని ఇంకుడు గుంటల ద్వారా భూగర్భ జలాలను అభివృద్ధి చేయ వచ్చన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చిన్న చిన్న నీటి కొలను, చెరువులను సంరక్షించి కాపాడాలని సూచించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాల నుండి నీరు విపరీతంగా కలుషితమవుతుందని, శాస్త్రీయ పద్ధతిలో ఈ వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాత మాత్రమే బయటికి విడుదల చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.రామరాజు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సమాజానికి ఉపయోగ పనులను చేయటం అలవాటు చేసుకోవాలని తద్వారా క్రమశిక్షణ ఏర్పడుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కేఎస్ విష్ణు మోహన్, జువాలజీ హెచ్ ఓ డి డాక్టర్ చైతన్య కుమార్, మానవతా సభ్యులు ఎం అజయ్ బాబు, గ్రామోదయ ఎన్జీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టిన గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ విప్, సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ఎన్నికల శంఖా రావానికి శ్రీకారం చుట్టారు. ముందుగా వినాయకుడిని, మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడనుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మావుళ్ళమ్మ గుడి నుండి పోలీసు బొమ్మ సెంటర్ మీదుగా ఇండియన్ బ్యాంకు రోడ్డుకు చేరుకుని, అక్కడి నుండి వెంకటేశ్వర స్వామి గుడి, మారుతి టాకీస్ వద్ద ఆంజనేయస్వామి గుడి, వినాయకుడి గుడి వరకు ఆయన పాదయాత్ర చేసి ఎన్నికల ప్రచారం జరిపారు. ఇంటింటికి, షాపుషాపుకు వెళ్లి మరీ ఓట్లు అడిగారు. ఎమ్మెల్యేగా ఒక ఓటు తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు మరొక ఓటు చొప్పున రెండు ఓట్లు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 నుండి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నాడు నేడు కూడా భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్కులు ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమా బాల నియోజక వర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గారపాటికే ఏలూరు పార్లమెంట్ సీటు కేటాయించాలి

విశాలాంధ్ర-ఏలూరు: బిజెపి, టిడిపి, జనసేన పార్టీలలో పొత్తులో భాగంగా ఏలూరు పార్లమెంట్ సీటు టీడీపీ తరుపున కడపకు వ్యక్తికి కేటాయించడం తగదని మూడు పార్టీలు పునరాలోచన చేసి గారపాటి చౌదరికే ఏలూరు పార్లమెంట్ సీటు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు నడపన దాన భాస్కర్, నగడపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో బిజెపి బలపడకుండా కొందరు కుట్రపూరితంగా గారపాటి చౌదరికి సీటు కేటాయించకుండా చేయటం తగదన్నారు. 16 సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ మరింత సేవ చేయాలనే తపన తో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి గారపాటి చౌదరికి పార్టీలకతీతంగా ప్రజా మద్దతు ఉందని అన్నారు.బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టం చేయటానికి కృషి చేసిన స్థానిక వ్యక్తి గారపాటి చౌదరి కే ఏలూరు పార్లమెంటు సీటు కేటాయించాలని, కడపకు చెందిన నేతకు కాదని ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గాది రాంబాబు అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి కార్యకర్తలకు అండగా నిలిచి ఏలూరు పార్లమెంట్లో బిజెపి బలోపేతానికి కృషిచేసిన గారపాటి చౌదరికి న్యాయం జరిగే వరకూ తామంతా ఆయనకు అండగా ఉంటాము అన్నారు.బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకత్వం పునః పరిశీలన చేసి ఏలూరు బిజెపి అభ్యర్థిగా గారపాటి సీతారామాంజనేయ చౌదరిని ప్రకటించాలని, క్రమశిక్షణ కలిగిన బిజెపి కార్యకర్తలుగా తాము డిమాండ్ చేస్తున్నామని పలువురు జిల్లా మోర్చా అధ్యక్షులతోపాటు పలువురు మండల అధ్యక్షులు తెలిపారు. అనంతరం మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.. స్థానిక నేత ముద్దు కడప నేత వద్దు అని.. గారపాటి చౌదరికే ఏలూరు పార్లమెంట్ సీటు కేటాయించాలని బిజెపి నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్లు ఒంటెద్దు ఏసు వరప్రసాద్, గుమ్మడి చైతన్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అడబాక నాగ సురేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస శాస్త్రి, అన్య భాష సెల్ కన్వీనర్ ప్రవీణ్ పటేల్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నాగం శివ, పామాయిల్ డైరెక్టర్ ఉండవల్లి వెంకటరావు, బుజ్జి గోపాల్, వీ.డి.మ్ చౌదరి, కడగంటి శ్రీనివాస్, ప్రక్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు నాయి బ్రాహ్మణుల మద్దతు

విశాలాంధ్ర - అన్నవరం : రాష్ట్రంలో దేవాలయాల్లో పని చేస్తున్న నాయి బ్రాహ్మణులకు అడిగినవన్నీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జగనన్న తోడుగా మేమంతా సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సిద్ధవటం యానాదయ్య అన్నారు. జీవో నెంబర్ 110 మేరకు గత మార్చిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పనిచేసే క్షురకులను ఎండోమెంట్ ఉద్యోగస్తులుగా గుర్తింపు ఇవ్వడం పట్ల కృతజ్ఞతగా రాష్ట్రంలో ఉన్న 46 ప్రముఖ దేవాలయాలను సందర్శిస్తున్నట్లు యానాదయ్య తెలిపారు. స్థానికంగా ఓ రెసిడెన్సిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 46 దేవాలయాలలో 100 పని దినాలు పైన పని చేయు 1200 మందికి, తిరుమల తిరుపతి దేవస్థానంలో 830 మందికి 20వేలు కనీస వేతనం, టీటీడీ కళ్యాణ కట్టలో 241 మందికి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించడం ఆయన రుణం తీర్చుకోలేనిది అన్నారు. నాయి బ్రాహ్మణులకు జగన్ చేసిన మేలు మరువకూడదని ఆయన గెలుపుకు రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులు కృషి చేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కేశఖండనశాల యూనియన్, దేవస్థానం ట్రస్టీ మెంబర్ దోమాడ సుందరరావు నేతృత్వంలో పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆలయాల కేసు ఖండనశాల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కోశాధికారులు గుంటు పల్లి రాం దాస్, ఎజివెల్ నారాయణ, దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆర్వి రమణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కాపవరపు శ్రీదేవి, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కేశఖండనశాల ప్రెసిడెంట్ మెగంటి వెంకట రమణ, దేవస్థానం ట్రస్టీ మెంబర్ దోమాడ సుందర్రావు, కే గణేష్, కే వీరబాబు, ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లలో రూ.7 కోట్ల అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - జగ్గంపేట : గోకవరం మండలం రంపయర్రంపాలెంలో మూడు సంవత్సరాల్లో ఏడుకోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజవర్గ ఐటీడీపీ చాంపియన్ ఉంగరాల గణేష్ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మా ఒక్క గ్రామానికే ఏడు కోట్ల నిధులు విడుదల చేశారనే పోస్టర్ గణేష్ ప్రింట్ చేయించారు. ఆ పోస్టర్‌ను జ్యోతుల నెహ్రూ జగ్గంపేట మండలం ఇర్రిపాకలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి పని చేసే నాయకుడు నెహ్రూ అన్నారు. మా గ్రామ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు గుర్తుంచుకుని మా గ్రామంలో ఏడు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ప్రతిభ కనబరిస్తే బహుమతులు

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడీపీ యాప్ ద్వారా సోషల్ మీడియాలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ శుక్రవారం బహుమతులు అందజేశారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక నెహ్రూ స్వగృహం వద్ద విజేతలు 13 మందికి పార్టీ కార్యాలయం నుండి వచ్చిన జెండాలను వారికి అందించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గండేపల్లికి చెందిన బొల్లంరెడ్డి రామకృష్ణ చౌదరి అందరికంటే ఎక్కువ పాయింట్స్ సాధించడంతో అయన సైకిల్ బహుమతి అందుకున్నారు. అలాగే నందిగాం రాముడు, ఈది అశోక్, పెదపాటి శుభాకర్ రావు, బొండా శ్రీనుబాబు, బొదిరెడ్డి సత్యనారాయణ, బద్ది సురేష్, తెలగరెడ్డి వీరభద్రరావు, నిమ్మగడ్డ కిషోర్, గండిపూడి శ్రీధర్, అక్కిన శ్రీనివాసరావు, ఈది రత్నజ్యోతి, కర్రి దుర్గాప్రసాద్‌లు పార్టీ జెండాలు అందుకున్నారు.

జీడిపిక్కల వేస్ట్ ఆయిల్ తెచ్చిన తంట

భారీగా స్తంభించిన ట్రాఫిక్, వాహనదారులు తప్పిన ప్రమాదాలు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని దివాన్ చెరువు గ్రామ శివారులో ఉన్న జీడిపిక్కల ఫ్యాక్టరీ నుండి వెలువడిన వ్యర్థ నూనె(వేస్ట్ ఆయిల్) శుక్రవారం ఒక్కసారిగా లీక్ అవ్వడంతో పెద్ద ప్రమాదం సంబంధించింది. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జీడి పిక్కల ఫ్యాక్టరీ నుండి వెలువడిన వేస్ట్ ఆయిల్ ఒకసారిగా వైజాగ్ నుండి రాజమహేంద్రవరం వైపు వెళ్లే జాతీయ రహదారిపైకి రావడంతో అటుగా వెళ్ళే ప్రయాణికులు ద్విచక్ర వాహదారులు జారీ రోడ్డుపై పడడంతో ప్రమాదాలు సంభవించాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు ప్రయాణికులు ఆగి ఉన్న లారీ కింద పడడంతో అప్రమత్తమైన లారీ డ్రైవర్ తమ వాహనాన్ని పూర్తిగా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న బొమ్మూరు పోలీసులు రాజమహేంద్రవరం ట్రాఫిక్ కి పోలీసులు సంయుక్తంగా సుమురు 50 మంది పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాదాపు పది గంటల పాటు శ్రమించి ట్రాఫిక్ ని నియంత్రించడంతో పాటు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టారు.బొమ్మూరు సిఐ మహమ్మద్ ఉమర్, ట్రాఫిక్ సిఐ బి. బాలమురళీకృష్ణ ఆదేశాలు మేరకు క్వారీ బూడిద హెూటహెూటిన తెప్పించి ఆయిల్ పారుతున్న రహదారి పై చల్లించారు.ఈ ప్రమాదానికి సంబంధించి బొమ్మూరు సిఐ మహమ్మద్ ఉమర్, ట్రాఫిక్ సిఐ బి. బాలమురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం జీడి పిక్కల ఫ్యాక్టరీ నందు జీడి పిక్కల తీసిన తరువాత వచ్చే వేస్ట్ ఆయిల్ గత 13 ఏళ్లుగా నిల్వ ఉంచాని అన్నారు.దానికి తోడు వర్షపు నీరుతో ట్యాంక్ నిండి పోవడంతో వేస్ట్ ఆయిల్ ను స్క్రాబ్ కి సదరు జీడి పిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యం కాంట్రాక్ట్ ఇచ్చాడన్నారు.దీంతో ట్యాంక్ నుండి ఆయిల్ తీసే తరుణంలో సుమారు 4 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ఆయిల్ బయటికి రావడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని తెలిపారు.

బాలదుర్గమ్మ ఆలయానికి విరాళం అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయానికి దాతలు 75 వేల రూపాయలు విలువచేసే డమరుకం మైకు సిస్టం గర్భగుడిలో పాలరాతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో రెండు తులాభార కార్యక్రమాలు అంగరం గ వైభవంగా జరిగాయి. దేవరపల్లికి చెందిన నారాయణ విశ్వేశ్వరరావు లక్ష్మీ రాణి దంపతులు 30 వేల రూపాయలు విలువ చేసే పాలరాతిని గర్భగుడిలో అమర్చారు ఇదేవిధంగా దేవరపల్లి కి చెందిన తీగల లక్ష్మీనారాయణ రాజా గాయత్రీ దంపతులు 32 వేల రూపాయలు విలువ చేసే సౌండ్ సిస్టమును విరాళంగా అందజేశారు ఇదేవిధంగా దేవరపల్లికి చెందిన కరుటూరి శ్రీనివాస్ సత్యవాణి దంపతులు 13 వేల రూపాయలు విలువచేసే డమరుకమును అందజేశారు.

బూత్ లెవెల్ ఏజెంట్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర - కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గంధం బాబ్జి అధ్యక్ష తన కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిఎల్ఏ నియామకం కోసం ఎలక్షన్ అధికారికి అందజేసే బిఎల్ఏ ఫార్మాట్‌ను పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులు అరుణకుమారి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ మండల అధ్యక్షులు అందరూ బిఎల్ఏ లను మొత్తం పూర్తి చేయాలని ఎలక్షన్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభ వానికి కృషి చేయాలని అలాగే ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి, దేశానికి కాంగ్రెస్ అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించే మేనిఫెస్టో ఈ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ చిన్నం మురళీకృష్ణ పాల్గొన్నారు.

మలకపల్లిలో ఆశీర్వాద యాత్ర

విశాలాంధ్ర - తాళ్ళపూడి : పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం నిర్విరామంగా కొనసాగాలంటే, మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో శుక్రవారం తలారి ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం లో చేకూరిన సంక్షేమ పథకాల పాంప్లెట్లను పంపిణీ చేస్తూ ఓటర్ దేవుళ్లను ఆశీ ర్వాదాలు అందించాలని తలారి వెంకట్రావు ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఉదయం మలకపల్లి వచ్చిన ఆయనకు స్థానిక సొసైటీ అధ్యక్షులు కేశవరావు స్వాగతం పలికారు సీనియర్ నాయకులు కీర్తిశేషులు భాస్కరరావు ఇంటి వద్ద నుండే ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మాయ మాటలు చెప్పి ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు, మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థులు వచ్చే స్తున్నారని ప్రజలను మోస గించేందుకు వచ్చేస్తున్నారని తలారి పేర్కొన్నారు. మలకపల్లిలో చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు పలు గ్రామాల నుండి వైకాపా నాయకులు విచ్చేశారు. తాళ్లపూడి మండలం వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ పోసిరాజు, ఎస్సీ సెల్ నాయకులు సిర్రా గంగారావు స్థానిక వైకాపా నాయకులు గెద్దం సూర్యారావు, సూదిన సూరిబాబు, పూడి బుచ్చియ్య గెద్దం చిన బాబు, కొడమంచిలి రామ కృష్ణ, నూతంగి పృధ్వి, కొక్కిరిపాటి చిన్ని, నాగ వాసు గెద్దం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లపై కాదు.. సత్తా ఉంటే నన్నెదుర్కో...

విశాలాంధ్ర - రాజమండ్రి : రాజమండ్రి టీడీపీకి చెందిన ఆదిరెడ్డి అప్పారావు, ఆయన కుమారుడు వాసుకు మొదటి నుంచి వాలంటీర్లు అంటే ఎందుకు భయమో తెలియదని, పాపం ఆడపిల్లలపై కక్ష ఎందుకని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక ఆడపిల్లలైన వాలంటీర్లపై ప్రతాపం చూపడం మొగతనం కాదన్నారు. తన ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన్నారని రాజమండ్రి అర్బన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడం, 23 మంది వాలంటీర్లను సస్పెండ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. ఒక పార్టీ అభ్యర్థిగా ఇంటింటికీ వెళ్ళినప్పుడు ఓటు కోసం వాలంటీర్ల ఇంటికి కూడా వెళ్ళడం జరిగిందన్నారు. వాలంటీర్ల ఇళ్ళకే కాదు..ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్ళకు, పోలీసు శాఖకు చెందిన వారి ఇళ్ళకూ వెళ్ళానని, మీడియా ప్రతినిధుల ఇళ్ళకు కూడా ఓటు వేయమని తన ప్రచారంలో భాగంగా వెళ్ళానని చెప్పారు. ప్రజలను ఓటు అడగడం తప్పన్నట్టు, వాలంటీర్లు అక్కడ ఉండటం జరగరాని మహా నేరమేదో జరిగిపోయినట్టు టీడీపీ నేతలు చిత్రీకరించడం దారుణమన్నారు. వాలంటీర్లు ప్రచారం చేసినట్లు ఒక్క ఫొటో, వీడియో చూపగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత హిందూపూర్ నియోజకవర్గంలో బాలకృష్ణ పేరున చీరలు పంపిణీ చేశారని, అది ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు ఉల్లంఘించినట్లే అన్నారు. ఎలక్షన్ కమిషన్ చర్య తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్ళి నేను చేసిన అభి వృద్ధి చెప్పుకుంటే అదీ తప్పేనని ఫిర్యాదులు చేయడం టీడీపీ ఆదిరెడ్డి కుటుంబంలో అలజడి, భయం అర్థం అవుతోందన్నారు. ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు 16 ఏళ్ళ అధికారంలో ఉండి ఒక్క అభివృద్ధి పనిచేయలేదని, ఒక్కరికి మంచి చేయలేదన్నారు.వాలంటీర్ల సస్పెండ్ విషయం మరోసారి దర్యాప్తు జరిపి, న్యాయం చేయాలని రిటర్నింగ్ అధికారిని కోరతానని, స్పందించకుంటే సస్పెండ్ అయిన వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత తనదని ఎంపీ భరత్ ప్రకటించారు.

వీజేఎస్ఎంఆర్‌కు గ్లోబల్ ఏచీవ్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక రమణయ్యపేటలో 3ఏ పిఎస్‌పి వద్ద విజెస్ఎంఆర్ ఒడిగోస్ కార్యాలయంలో అభినందన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విజెఎస్ఎంఆర్ ఒడిగోస్ టెక్నాలజీస్ మేనేజింగ్ పార్టనర్ వార వినోద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ బుధవారం ఢిల్లీలోని హెూటల్ రాడిసన్ బ్లులో జరిగిన గ్లోబల్ ఎచీవ్మెంట్ అవార్డు ప్రధానోత్సవంలో జాతీయ టూరిజం శకమాత్యులు శ్రీపాద ఏసో నాయక్, బాలీవుడ్ హీరోయిన్ ఊర్మిళ మాతోండ్కర్ చేతుల మీదుగా బెస్ట్ సాఫ్ట్వేర్ అండ్ ట్రెనింగ్ రెక్యూరిటిమెంట్ కంపెనీ ఇన్ సౌత్ ఇండియా కేటగిరీలో గ్లోబల్ ఎచీవ్మెంట్ అవార్డు అందుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా సివైఫ్ డైరెక్టర్ మూర్తి రాజు ఒడిగోస్‌ని అభినందించి మాట్లాడుతూ నాణ్యతో కూడిన శిక్షణ అందించడం వల్లనా ఈ అవార్డు లభించదని ఒడిగోస్ చేస్తున్న సేవలను కొనియాడారు. పోస్టల్ యూనియన్ నాయకులూ వార సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్‌కు ఈ అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తంజేస్తూ మరిన్ని రావాలని ఆకాంక్షించారు. అవార్డు గెలుచుకున్న విజెస్ఎంఆర్ ఒడిగోస్‌ను డా వంశీకృష్ణ రాజా, స్టేట్స్ సి కార్పొరేషన్ చైర్మన్ గగరిన్, వాసిరెడ్డి ఏసుదాస్, డా పివివి సత్యనారాయణ, ధర్మ రావు, రేఖ రెడ్డి అబ్రహం, బాలాజీ, జాషువ గిరి, మచ్చ బుజ్జి, జిం విల్సన్ సిబ్బంది తదితరులు అభినందించారు.

జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘాలు 1 నుండి 7 వరకు సమావేశం ఈనెల 28 వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈవో ఏ శ్రీరామ చంద్ర మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు లోబడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘల సమావేశములు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన నియమావళికి లోబడి ది.28.03.2024వ తేదీ గురువారం ఉదయం 10.30 గం. నుండి నిర్వహించ నున్నమని జిల్లా పరిషత్ సిఈఒ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత స్థాయి సంఘాల సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని సిఈవో అ ప్రకటనలో కోరారు.

వైసీపీలోకి పలువురి చేరిక

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని పొన్నమం గ్రామంలో 50 మందికి పైగా టిడిపి నుండి మహిళలు, కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి రాజోలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు పార్టీ కండువాలు కప్పిన పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సూర్యరావు మాట్లాడుతూ రాజోలులో అభివృద్ధి చేసింది తానే అని గుర్తు చేసారు. రాజోలు వైసిపి పార్టి ఒకె మాట ఒకే బాటగా ముందుకు సాగుతుందని గొల్లపల్లి అన్నారు. వైసిపిలో చెరిన పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల వల్ల తమ పిల్లలు ఎంతో లబ్ది పొందారని చెప్పారు. ఈ సారి రాజోలులో గెలిచేది గొల్లపల్లి అని, రాష్ట్రంలో రెండోసారి సీఎం పీఠం ఎక్కేది వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు తెన్నేటి కిషోర్, స్టూడియో వర్మ పలువురు పాల్గొన్నారు.

జనసేన విజయమే లక్ష్యం

విశాలాంధ్ర - అమలాపురం : జనసేన పార్టీ అధిష్టానం అమలాపురం టికెట్ తనకు ఇచ్చిన మరెవ్వరికి ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేసి పోటీలో ఉన్న అభ్యర్థి విజయం కోసం సర్వ శక్తు లు ఒడ్డి కృషి చేస్తానని జనసేన అమలా పురం ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు వెల్లడించారు గురువారం సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో రాజబాబు ఉద్వేగంగా మాట్లాడారు. తాను పవన్ కళ్యాణ్‌ని నమ్మి పార్టీలోకి వచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం ఎన్నో ఒంటరి పోరాటాలు చేశానన్నారు. జనసేన పార్టీ అన్నా పవన్ కళ్యాణ్ అన్నా తనకు ఎనలేని అభిమానం ఉందన్నారు తనకు టికెట్ వస్తుందన్న నమ్మకంతో మూడున్నర నెలల ఉండే నియోజకవర్గ మంతా ఇంటింటికి తిరిగి పార్టీ కోసం ప్రచారం చేశానన్నారు.తనపై ద్వేషంతో తన వ్యతిరేక శక్తులు బురద చల్లాయని వీటికి తాను వేరవ బోనని వీరు భాగోతాన్ని పవన్ కళ్యాణ్ ముందు బట్టబయలు చేస్తానని రాజబాబు స్పష్టం చేశారు.

ఎంపీగా భరత్ రామ్ ఫెయిల్

మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన. బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మార్గాని భరత్ రామ్ అసలు ఎంపీగానే టోటల్ ఫెయిల్యూర్ అని, వెండి తెర రంగుల ప్రపంచం ఒక్క తన్ను తన్నితే అక్కడి నుంచి ఎగిరిపడి గాలి వాటంలో ఎంపీ అయిన అతను అవే రంగులను రాజమండ్రికి అద్ది ఇదే అభివృద్ధి అని నమ్మించే ప్రయత్నం చేశాడని, త్వరలోన జరగనున్న ఎన్నికల్లో అతడిని 50 వేల ఓట్లు మైనస్‌తో ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జనసేన బీజేపీ నాయకులు అన్నారు. తమ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై గెలిచే సత్తా... ఖలేజా అతనికి లేదన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు రాజేష్ కన్నా, కార్యదర్శి తేజోమూర్తుల నర్సింహారావు, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో ఎంపీ మార్గాని భరత్ రామ్ సోకులు చేస్తున్నాడన్నారు. అతడి వ్యవహారం చూస్తుంటే సొమ్మొకడిది... సోకొకడిది అనే చందంగా ఉందన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై ఓడిపోతున్నట్టు గ్రహించిన భరత్ రామ్ ఎలాగైనా గెలిచేయాలన్న దురుద్దేశంతోనే ఓటర్లకు వాలంటీర్ల ద్వారా చీరలు పంపిణీ చేయించాడని, భరత్ రామ్ చేసిన నీచపు పని వల్ల పాపం 23 మంది సస్పెండ్‌కు గురై వారి ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి రూ.125 కోట్లు మంజూరయితే అయ్యాయి కానీ వాటిలో 30 కోట్లు మాత్రమే వచ్చాయని, వాటిని ఎలా వినియోగించారో లేక దొడ్డి దారిన ఏం చేశారో తెలియడం లేదన్నారు. ఆ రూ.125 కోట్లకు సంబంధించి శ్వేత పత్రం విడుదల చేసి నిజా యతీ నిరూపించుకోవాల్సిన బాధ్యత భరత్ రామ్‌పై ఉందన్నారు. గంగా నది మాదిరిగా గోదావరి ప్రక్షాళన కోసం చేసిన 600 కోట్లు ప్రాజెక్టులో రూ.100 కోట్ల మంజూరయ్యాయని, వాటిలో ముందుగా రావాల్సిన 38 కోట్లు రాబట్టుకోవడంలో భరత్ రామ్ విఫలమయ్యాడని మండిపడ్డారు. హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్, యాపిల్, కప్పు సాసర్ కంటే గోదావరి ప్రక్షాళణ చాలా ముఖ్యం భరత్ రామ్ అంటూ సూచించారు. మంత్రి రోజాను తీసుకువచ్చి శంకుస్థాపన చేసిన ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఒక్క ఇటుక పడలేదన్నారు. రూ. 4 కోట్లతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చెందిన సీసీ కెమెరాలను చంద్ర బాబును రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచిన సమయంలో ఆయన్ను కలిసేందుకు ఎవరు వస్తున్నారు, అక్కడ ఏం జరుగుతోందన్న విషయాల కోసమే వినియోగిం చరన్నారు.మీడియా సమావేశంలో టీడీపీ నగర లీగల్ సెల్ అధ్యక్షులు నామా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొమ్మర్తి బాబ్జి, జనసేన పార్టీ నగర కార్యదర్శి ప్రకాష్, బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ కన్వీనర్ పడాల నాగరాజు, సంయుక్త కార్యదర్శి బషీర్ పాల్గొన్నారు.

కోతుల దాడిలో విద్యార్థికి గాయాలు

విశాలాంధ్ర - గోపాలపురం : జనాభాసాల్లో కోతులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పారద్రోలడానికి ప్రయత్నిస్తే ప్రజలపై దాడికి తిరగబడుతున్నాయి. వివరాల్లోకెళ్తే వాదాలకు రోడ్లో ఉన్న జామియా మసీద్ సమీపంలో తొమ్మిదో తరగతి చదువుతున్న సయ్యద్ అమన్ అనే విద్యార్థి తాను నివాసం ఉంటున్న మొదటి అంతస్తులోకి మెట్ల వెంబడి వెళ్తుండగా సుమారు 10కి పైగా ఉన్న కోతుల గుంపు ఒక్కసారిగా అమన్ పై దాడి చేయడంతో మొదటి అంతస్తు నుండి అమన్ కింద పడిపోయాడు. దీంతో అమన్ ఎడమ చెయ్యి విరిగిపోగా, వెన్నుముకకు బలమైన దెబ్బ తగిలింది. హుటాహుటిన ఆసుపత్రి తీసుకెళ్లి కుటుంబ సభ్యులు చికిత్స చేయించినట్లు సమాచారం. ఆవాసాలలో ఇళ్లల్లోకి ప్రవేశించి ఆహార పదార్థాలను పాడు చేస్తున్నాయని వాటిని తోలగొట్టడానికి వెళితే మహిళలపై సైతం దాడి చేసిన సంఘటనలు ఇటీవల జరిగాయని పంచాయతీ అధికారు లు స్పందించి కోతులను పట్టి దూర ప్రాంతాల్లోనికి తరలించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జీవకోటికి జలమే ప్రాణాధారం

విశాలాంధ్ర - రాజానగరం : సమస్త జీవకోటికి జలమే ప్రాణ ఆధారమని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) స్వయం ప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గైట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.డి.శివప్రసాద్, హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. రాజానగరంలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరం జిల్లా హై స్కూల్ నందు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.రామకృష్ణ పరమహంస అధ్యక్షతన గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నీటి ఆవశ్యకతపై స్కూల్ విద్యార్థులకు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షేక్ మీరా, సి.హెచ్.రమమణి, సి.హెచ్.ఎన్.పూర్ణల

జీజీయూలో అంతర్ డైరెక్టర్ స్పోర్ట్స్ షూటింగ్

విశాలాంధ్ర - రాజానగరం : నేషనల్ క్యాడెట్ కార్ప్స్ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన నైపుణ్యాలను వెలికి తీయడంతో పాటు అఖిలభారత ఫైరింగ్ శిక్షణకు వెళ్లేందుకు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ(జిజియు) చక్కటి వేదికగా నిలుస్తుందని నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కాకినాడ జిల్లా సుబేదార్ భాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో (జిజియు) నూతనంగా ఏర్పాటు చేసిన 50 మీటర్ల ఫైరింగ్ రేంజ్ ప్రాంగణంలో 18 ఆంధ్ర బెటాలియన్ కమాండర్ కల్నల్ సావన్ గౌడర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతర్ డైరెక్టర్ స్పోర్ట్స్ షూటింగ్ కాంపిటేషన్ ఫైరింగ్ అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 18 ఆంధ్రాబెట్టాలియన్ నుండి ముగ్గురుతో పాటు బాలికల బెటాలియన్ నుంచి కలిపి 94 ఎన్సీసీ విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఎంపికైన వారు మౌలాన్కర్ లోని ఎన్సిసి అఖిలభారత ఫైరింగ్ శిక్షణ కువెళ్తారని చెప్పారు. ఆ శిక్షణలో చక్కటి ప్రతిభ కనబరిచి ఎంపికైన వారు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. తమ తమ విద్యార్థులకు ఉత్తమ తర్ఫీదు ఇచ్చేందుకు వచ్చే జూన్ నెల వరకు ఫైరింగ్ శిక్షణ కొనసాగుతుందని సుబేదార్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గైట్ ఎన్సిసి ఏఎన్వో ఏ.తేజేశ్వర రాజు, 18 ఆంధ్ర బెటాలియన్ పిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద పాఠశాలలో ప్రపంచ జలదినోత్సవం

విశాలాంధ్ర - రాజోలు : నీటితోనే జీవం-నిర్లక్ష్యం చేశామా బ్రతుకే అంతం అని వివేకానంద పాఠశాల కరెస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలశాఖ అధ్యక్షుడు పివివి వర ప్రసాద్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మలికిపురం మండలం విశేశ్వరాయపురంలోని వివేకానంద పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నీటి బిందువు ఆకారంలో విద్యార్థులు మానవహారం చేసి నీటి బిందువు ప్రాముఖ్యతను తెలియజేసారు. అనంతరం సేవ్ వాటర్ సేవ్ ఎర్త్ అని నినాదాలు చేస్తూ గుడిమేళ్ళంక వంతెన వరకూ రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ప్రముఖ ఫోటో గ్రాఫర్ బీర అశోక్ పాల్గొని విద్యార్థులకు ప్రపంచ జన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

80 పట్టు చీరలు స్వాధీనం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పిఠాపురం నుండి ఉప్పాడ రోడ్డు మార్గంగా వస్తున్న కారులో 80 చీరలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల తనిఖీ అధికారి బుర్ర వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం కొండవరంలో తనిఖీ నిర్వహిస్తుండగా ఏపీ 05 డిఆర్ 2979 ద్విచక్ర వాహనంలో ఉన్న 80 పట్టు చీరలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమస్తకు చెందిన బిల్లు లేకపోవడంతో చీరలు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. చేనేత కార్మికుడిని ఇబ్బంది పెడితే ఎలా ధర్మవరం గ్రామంలో ముడి సరుకులు ఇచ్చి చీరలు తయారు చేయించి విక్రయించేందుకు ఉప్పాడ చీరల షాప్‌లకు వెళ్తూ ఉంటామని బాధితుడు కాకి చక్రధర్రావు తెలిపారు. చేనేత మగ్గం పై తయారు చేసిన వాటికి ఇటువంటి బిల్లులు ఉండవని బాధితుడు తెలిపాడు.

ఘనంగా శ్రీ విద్వరేణ్య ఆశ్రమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ విద్వరేణ్య ఆశ్రమం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫాల్గుణ మాస శుద్ధ ద్వాదశి అనగా 21వ తేదీ నుండి 25 తేదీ పూర్ణిమ వరకు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు సాదు ప్రసాద్ విద్వరేణ్య తెలిపారు. ముందుగా త్యాగపాతాక వందనం గాయత్రీ నిత్య హెూమం. రేలంగి వారిచే తిరువీధి మహెూత్సవం నాదస్వరం తప్పెడిగుళ్ళు, తోటపెద్దు సంబరాలతో పుష్ప పల్లకిలో గాయత్రి అమ్మవారి ఊరేగింపు అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం, రెండో రోజు నగర సంకీర్తన, భగవద్గీత పారాయణం, గోపూజ, సామూహిక హెూమం, విష్ణు అర్చన, నీరాజనం మంత్రపుష్పాలు సాయంత్రం శ్రీలక్ష్మి అమ్మవారికి విశేష కుంకుమార్చన దీపోత్సవం, అదేవిధంగా మూడవరోజు భగవద్గీత పై ప్రశ్నోత్తరి, నాలుగవ రోజు రుద్రాభిషేకం ఆధ్యాత్మిక ప్రవచనం ఐదవ రోజు వేద పఠనం పూర్ణాహుతి పుష్పార్చన శ్రీ ఉమా నృత్య నికేతన్ రెడ్డి ఉమారాణి బృందం వారిచే నృత్య రూపకం, అనంతరం పౌర్ణమి రోజున మహా అన్నదానం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాలకు ఇతర గ్రామాల నుండి అనేకమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించు కుని వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ ఐదు రోజులు పాటు పలు గ్రామాల నుండి భజన భక్త బృందాలు పాల్గొంటాయి.

ధ్రువీకరణ పత్రాలజారీపై కొత్త మార్గదర్శకాలు

విశాలాంధ్ర - కాకినాడ : జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి త్వరలోనే కొత్త మార్గదర్శకాలు విడుదల కానున్నాయని కేంద్రానికి చెందిన డిసిఓ అధికారుల బృందం వెల్లడించింది. హైదరాబాదులోని డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ (డిసిఓ) డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ పిఎల్ఎస్‌సి శిశు కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్ శుక్రవారం కాకినాడ నగరపాలక సంస్థలోని జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన విభాగాన్ని సందర్శించారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు వీరితో సమావేశం అయ్యారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి ప్రస్తుత అనుసరిస్తున్న మార్గదర్శకాలు ఏమిటి? వీటిని ప్రస్తుతం ఎలా జారీ చేస్తున్నారు? అన్ని నిబంధనలను అనుసరిస్తున్నారా? ఆన్లైన్ విధానాన్ని ఎలా ఫాలో అవుతున్నారు? రికార్డుల భద్రత ఎలా ఉంది? తదితర అంశాలను ఆరా తీశారు. రికార్డులను కూడా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి మరణ ధ్రువీకరణలోనూ మరణానికి గల కారణాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. జనన మరణాల సమాచారాన్ని అందించే సంబంధిత ఆసుపత్రి వర్గాలు, ఉద్యోగులకు తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి త్వరలోనే మరిన్ని కొత్త మార్గదర్శకాలు విడుదల కానున్నాయని వీటన్నింటినీ అధ్యయనం చేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు.

కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వరుపుల సత్య ప్రభ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి నాయకులు ఉమ్మిడి వెంకటరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ బిజెపి నాయకులు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి వరుపుల సత్య ప్రభ గెలుపుకు మూడు పార్టీలు కలిసి పని పనిచేయాలని ఈ సందర్భంగా వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా హరీష్ బాలయోగి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం స్థానిక ఎర్రవంతెన హరీష్ కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. హరీష్ పుట్టినరోజుతో పాటు అమలాపురం ఎంపీ టికెట్ కూడా చంద్రబాబు శుక్రవారం ప్రకటించడంతో హరీష్, బాలయోగి అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముమ్మిడివరం టీడీపీ అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు, గుత్తుల సాయి దాట్ల పృధ్వివర్మ, చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, రాయపురెడ్డి నీలకంటేశ్వరరావు గొల్లపల్లి గోపి, అమలాపురం నాయకులు మెట్ల రమణ బాబు, నల్లా స్వామి, నల్లా చిన్నా, తెలుగుదేశం నాయకులు చిక్కాల గణేష్ గంధం పల్లంరాజు, ఆశెట్టి అదిబాబు గంపల దుర్గా ప్రసాద్, దెందుకూరి సత్తిబాబురాజు, తదితరులు పాల్గొని హరిష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర - పెద్దాపురం : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యమని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. విజయ సంకల్పయాత్ర పేరిట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా శుక్రవారం మండలంలోని తిరుపతి శృంగార వల్లభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కర్రి జగదీష్, ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, కుంచే అమరావతిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానుద్దేశించి దొరబాబు మాట్లాడుతూ మీలో ఒక్కడిని. స్థానికుడిగా నియోజకవర్గ ప్రజలకు పరిచయస్తుడైన నాకు జగనన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమిచ్చారు. ప్రతి ఒక్కరూ నన్ను ఆదరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని దొరబాబు కోరారు. నియోజకవర్గ ప్రజలు ఆదరించి స్థానికుడినైనా నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌కు ఓటు వేసి గెలిపించాలని దొరబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్‌బీ సొసైటీ అధ్యక్షులు గోపు నారాయణమూర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, గోపు మురళి, పెంటా విజయ్కుమార్, నల్లల గోవిందు, సుందరెడ్డి రాజు, నాగబోయిన రాజుబాబు, లక్కాకుల నానాజీ, ఒవిలిశెట్టి అబ్బాయి, కుంచే వెంకన్న, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు.

సేవారంగంలో యువత ముందుండాలి

విశాలాంధ్ర - కాకినాడ : అలయన్స్ క్లబ్ ఆఫ్ స్వామి వివేకానంద కాకినాడ సిటీ క్లబ్ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు అలై రాజేష్ జన్మదిన వేడుకలను జగన్నాథపురం రెయిన్బో చిల్డ్రన్స్ హోమ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా క్లబ్స్ వైస్ డిస్టిక్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని ముఖ్యంగా యువత సమాజంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే స్వభావం కలిగి ఉండాలన్నారు. శ్రీనివాసరావు మాట్లా డుతూ అలయన్స్ క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై యువత ఎక్కువగా క్లబ్స్‌లో జాయిన్ అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెర్లో మెంబర్ సత్యప్రసాద్, కృష్ణ, కౌశిక్, వనుం ఉపేంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.